# దేవుని పుట్టుపూర్వోత్తరాలు

గోరా

# దైవభావము - దాని ఉపయోగాలు

**మా**నవుని సృష్టించినది దేవుడని సాధారణంగా అనుకొంటారు. కాని నిజానికి దేవుణ్ణి సృష్టించినది మానవుడు.

దేవుడనే భావం మానవుని నాగరికత ప్రారంభ దశల్లో నుండి కూడా వుంది. మానవుని అజ్ఞానమే దేవుడనే భావంగా ఏర్పడ్డది. చెట్టు, పుట్ట, గాలి, వాన, మెరుపు, ఉరుము చూచి వీటి యదార్థము తెలియక ఆనాటి మానవుడు భయపడ్డాడు. తనవంటి మనుష్యులే గాలి, వానల్లో వుండి వాటిని నడిపించుచున్నారనుకొన్నాడు.

ఈ విధంగా అర్థం చేసుకొనడం అజ్ఞానావస్థకు సహజమే. ఉదాహరణకు గ్రామఫోన్ కానీ, రేడియోకానీ పాడేటప్పుడు ఆ పెట్టెలో మనుష్యులు కూర్చున్నారని పిల్లలు వాటిలోకి తొంగి చూస్తారు. అలాగే ఆదిమ మానవుడు కూడా గాలి, వాన, ఉరుము మెరుపులను గురించి ఊహించాడు.

మీదు మిక్కిలి గాలి, వానలను తాను ఆపలేకపోవుటచేత అందులో ఉన్న మనుష్యులు తనకన్న బలమైనవారనుకున్నాడు. తనకు కష్టనష్టములు కలిగించవద్దని వాటిని ప్రార్థించుట, పూజించుట మొదలుపెట్టాడు. ఈ విధంగా దేవుడనే భావం మానవుని ఊహలో ప్రారంభించింది. దైవము మానవుని అజ్ఞాన స్వరూపము.

ప్రథమములో ప్రతి ప్రకృతి విషయము ఒక దేవుడు లేక దేవతగా భావింపబడినది. కొండ, నది, సూర్యుడు, చంద్రుడు దేవతలుగా ఆరాధించబడినవి. ఇంద్రుడు, వరుణుడు, ఉషస్సు మొదలైన దేవుళ్ళన్నీ ఈ విధంగా సృష్టించబడినవే.

ఎండ, వానయే కాకుండా, మానవ దేహానికి వచ్చే ప్రతి జబ్బు ఒక దేవతయొక్క కోపం అనుకుని కొలవడం మొదలుపెట్టారు. కలరా దేవత, మశూచి, మారేదమ్మ

# ఆస్తిక నాస్తికత్వాలు

**మా**నవ సంఘానికి నీతి, సౌఖ్యం ముఖ్యం. అధిక సౌఖ్యం కొరకే వ్యక్తులు సంఘంగా చేరతారు. సంఘం నిర్మాణానికి నీతి కావాలి. అందుచేత సరియైన సంఘ నిర్మాణంలో నీతివల్ల సౌఖ్యం వచ్చితీరుతుంది.

కాని ఇప్పుడు అనుభవంలో చూస్తే "ఇవి నీతికి రోజులు కావు" అనడం సాధారణమైపోయింది. అనగా నీతి వల్ల సౌఖ్యం రావటం లేదు. దీన్ని బట్టి సంఘ నిర్మాణంలో ఏదో లోపం వుందని స్పష్టమగుచున్నది. ఆ లోపమే ఆస్తికత్వం.

ఇంతవరకు వున్న నాగరికత ఆస్తిక నాగరికత. దాని రాజకీయాలు, ఆర్థిక విధానాలూ, నైతికరీతులు, విజ్ఞానవిశేషాలు అన్నీ ఆస్తికనమ్మకం మీదనే ఆధారపడి వున్నాయి. కాని ఆస్తికనమ్మకాలయిన దేవుడు, కర్మ, పరలోకం, జీవుడు మొదలైనవన్నీ, అబద్ధాలు. అబద్ధం మీద ఆధారపడ్డది ఏదైనా అవకతవకలకు దారితీస్తుంది. అందుచేత ఈ ఆస్తిక నాగరికతలో నీతికీ, సౌఖ్యానికి సంబంధం లేకుండా పోతున్నది. దీనితో సంఘ కట్టుబాట్లు విచ్ఛిన్నమగుచున్నవి. దోపిడి, దొంగతనం, మోసం, దౌర్జన్యం నియంతృత్వం పెరిగిపోవుచున్నవి. ఇవి మానవ సౌఖ్యానికి ఆటంకం. అందుచేత నాగరికత యొక్క చరిత్రలో దశదశలుగా మోసాన్ని ప్రతిఘటించి నీతిని స్థాపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇవే విప్లవాలు, ఉద్యమాలు. ప్రతి ఉద్యమం, విప్లవం కూడా తన యుగంలో ఆచరణలో వున్న ఆస్తికత్వాన్ని వ్యతిరేకించింది. ఫ్రాన్స్, ఇంగ్లండు, రష్యా, ఇండియా ఏదేశం విప్లవాన్ని తీసుకున్నా అప్పటి ఆస్తికత్వానికి అది వ్యతిరేకమే.

# గోరా జీవిత పరిచయం

గోరా 1902 నవంబరు 15వ తేదీన అప్పటి విశాఖపట్నం జిల్లాలోనూ, నేడు ఒరిస్సా రాష్ట్రపు గంజాం జిల్లాలోనూ ఉన్న ఛత్రపురంలో జన్మించారు. శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీ గోపరాజు వెంకట సుబ్బారావుగార్లు తల్లిదండ్రులు.

పర్లాకిమిడిలో ప్రాథమిక విద్య, కాకినాడ పిఠాపుర రాజావారి కళాశాలలో ఇంటర్ మీడియట్, ఆపైన మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో వృక్షశాస్త్రం, జంతుశాస్త్రములలో యం.ఎ.

1921 సహాయ నిరాకరణం రోజుల్లో కాంగ్రెస్‌లో వాలంటీరుగా పనిచేశారు. అలాగే 1930 ఉప్పు సత్యాగ్రహం రోజుల్లో కూడా కార్యకర్తగా పనిచేశారు. 1922లో సరస్వతిగారితో వివాహం జరిగింది.

1925 నుండి 40 వరకు మధుర, కోయంబత్తూరు, కొలంబో, కాకినాడ, మచిలీపట్నం కాలేజీలలో వృక్షశాస్త్రం విభాగంలో పనిచేశారు.

విద్యార్థిగా ఉన్నప్పుడే గోరాలో హేతుభావదృష్టి ప్రవేశించింది. అది నానాటికి బలపడింది. అన్ని మతగ్రంథాలు లోతుగా అధ్యయనం చేశారు. మూఢ విశ్వాసాలను పరీక్షించి వాటిలో మౌఢ్యమేగాని సత్యము లేదని నిరూపించారు. వయోజనవిద్య, అస్పృశ్యతా నిర్మూలన మొదలగు కార్యక్రమాలు ఆ రోజుల్లోనే తీసుకుని 1928లోనే తాను నాస్తికుడ్ని అని ప్రకటించుకున్నారు. ఫలితంగా ఇంట్లో నుండి పంపివేయబడ్డారు. సమాజం నుండి వెలివేయబడ్డారు.

1933లో కాకినాడ కళాశాల నుండి నాస్తికులు అని తొలగించబడ్డారు. కానీ, యూనివర్శిటీతో పోరాడి తిరిగి బందరులో ఉద్యోగం సంపాదించుకున్నారు. 1936 నుండి పెద్దపెట్టున నాస్తిక ప్రచారానికి పూనుకున్నారు. మరల 1939లో బందరు కాలేజీ నుండి కూడా నాస్తికత్వం ప్రచారం చేస్తున్నారనే నేపంతోనే తొలగించబడ్డారు. చివరకు 1940లో ఉద్యోగం వదలివేసి నాస్తికత్వానికి అంకితమయ్యారు.

1940 నుండి 47 వరకు కృష్ణాజిల్లా ముదునూరులో వుంటూ అక్కడ నాస్తిక కేంద్రాన్ని నిర్వహించారు. 1940లో తెలుగులో 'నాస్తికత్వం' పుస్తకం ప్రచురించారు. 1942లో ప్రథమ నాస్తిక మహాసభలను కనుమూరు గ్రామంలో జరిపించారు. 1942 స్వాతంత్ర్య ఉద్యమంలో కుటుంబ సభ్యులతోనూ, ఇతర సహచరులతోనూ పాల్గొన్నారు. ముదునూరులో ఉంటున్నప్పుడు సాంఘిక సమానత్వ సాధనకు గాను సహపంక్తి

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Devuni+Puttu+Purvottaralu

* * *